# సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను ది.05-02-2007 సోమవారం ఉదయం గం.10.30 ని.లకు విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము,
విజయవాడ, తేది: 27-01-2007.

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎజెండా

**1/528**-ది.05-01-2007 శుక్రవారము మధ్యాహ్నం 3.00 గంటలకు మరియు ది.06-01-2007 శనివారము ఉదయం గం.10.30 ని॥లకు జరిగిన సాధారణ మరియు ది.10-01-2007 బుధవారము ఉదయం గం.11.00లకు జరిగిన ప్రత్యేక సర్వ సభ్య సమావేశపు తీర్మానములను ధృవపర్చుట గురించి.

**2/529**-విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ చట్టములోని 122వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు.

3/530- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన అనేక ఖాళీ స్థలములు, మార్కెట్ కాంప్లెక్సులు నిరుపయోగముగా వుండి వాటిపై ఏ విధమైన (లేదా ఆశించిన ప్రతిఫలము) ఆదాయము రాకపోవుటయే గాక కొంతమేర ఆక్రమణలు జరుగు అవకాశము కూడా కలదు.

సదరు ఖాళీ స్థలములు, మార్కెట్లు మొదలైనవి అతి విలువైనవి అయి వుండి వాటిపై తగినంత ఆదాయము రాకపోవుటచే పై వాటిని గరిష్ట స్థాయిలో ఉపయోగించుకొనుటకుగాను అందు వివిధ రకములైన ఆదాయము యిచ్చు నిర్మాణములు చేపట్టవలసిన అవసరము ఎంతైనా కలదు.

కావున సదరు స్థలములను పై విధముగా అభివృద్ధి చేయు క్రమములో ప్రస్తుతము కార్పోరేషను వారి ఆర్థిక వనరులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వము వారిచే ప్రోత్సహించబడుచున్న పబ్లిక్, ప్రయివేట్ సంస్థల భాగస్వామ్యముతో అత్యాధునిక షాపింగ్ మాల్స్, మల్టిప్లెక్స్‌లు, రెసిడెన్షియల్ అపార్టుమెంట్లు మొదలగు నిర్మాణములు చేపట్టి కార్పోరేషనుకు ఆదాయ వనరులు వచ్చుటకు హైదరాబాద్ మరియు విశాఖపట్నం నగరములలో పి.పి.పి. విధానములో చేపట్టిన చర్యలవలే యిచ్చట కూడా తగిన చర్యలు తీసుకొనవలసిన అవసరమున్నది.

అందుపై గవర్నరుపేట యందు గల బీసెంట్ రోడ్డు ప్రాంతము నగరములోనే అతి ముఖ్యమైన వ్యాపార కూడలి అయినందున సదరు రోడ్డు నందు గల స్థలముల విలువ నగరములోనే అతి ఎక్కువగా అయివున్నదనియూ.

సదరు బీసెంట్ రోడ్డు నందు ఈ క్రింది ఆస్థులు నగరపాలక సంస్థకు కలవు.

| | | | |
|---|---|---|---|
| 1) | మహంతీ మార్కెట్ (చేపల మార్కెట్) | -- | 1735 చ.గ.లు సుమారుగా |
| 2) | గోవిందరాజులు మార్కెట్ | -- | 1863 ,, |
| 3) | అన్సారీ పార్కు | -- | 1958 ,, |
| 4) | వి.హెచ్.ఆర్. కాంప్లెక్సు | -- | 1722 ,, |

సదరు పై నాలుగు స్థలములలో ఒకటైన అన్సారీ పార్కు స్థలముపై ఏ విధమైన ఆదాయము వచ్చుట లేదు. మిగిలిన మూడు ఆస్థులపై కూడా సదరు ఏరియాలో వున్న స్థలము విలువకు సరిపడా నగరపాలక సంస్థకు అదాయము రానందున సదరు మొత్తము స్థలములలో

వివిధ రకములైన ఆదాయమును యిచ్చు నిర్మాణములు చేపట్టి అచ్చట గల డిమాండు విలువకు సరిపడా ఆదాయము పొందవలసిన అవసరము నగరపాలక సంస్థకు ఎంతైనా గలదు.

కావున అందుబాటులో గల సదరు 4 స్థలములలో 3 అత్యాధునిక టవర్స్ మరియు కమ్యూనిటి కన్‌స్ట్రక్షన్స్ అయిన పార్కు-కం-ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్ సెంటర్, ఫుడ్ కోర్టు మరియు యితర ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మాణములను ప్రజల సెంటిమెంట్సు మరియు ఆక్యుపెన్సీని కూడా దృష్టిలో పెట్టుకొని సాయిల్ టెస్టింగ్ ప్రకారము ఎంత వరకు ఎన్ని ఫ్లోర్లను నిర్మించవచ్చుననే రిపోర్టులపై ఆధారపడి, ప్రస్తుతము సదరు కాంప్లెక్సులలో మరియు మార్కెట్‌లలో వ్యాపారము చేసుకొనుచున్న వారి హక్కులకు భంగము వాటిల్లకుండా మరియు పై నాలుగు నిర్మాణములను కలుపుచూ అప్-బ్రిడ్జిలతో, కోస్తా జిల్లాలలోనే పేరు ప్రఖ్యాతలు గల టవర్సును పి.పి.పి. విధానములో నిర్మించుటకుగాను అనుమతి కొరుచూ కార్పోరేషను వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి2-44842/05)

(కార్పొరేషన్ వారి తీర్మానము నెం.449, తేది:25-11-2006న మరియు నెం.454 తేది: 05-01-2007 లందు వాయిదా వేయడమైనది).

**4/531**- నాగార్జున నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, మెడికల్ కాలేజి ఎదురు విజయవాడ వారి ది.18-7-2006వ తేదీన గల అర్జీ నందు ఎల్.పి. నెం.42/80లో గల 25 సెంట్లు ఓపెన్ ప్లేస్‌ను ''ధ్యాన మందిరము'' లేక ''మెడిటేషన్ హాల్'' నిర్మాణమునకు మరియు 5 సెంట్లు ఓపెన్ ప్లేస్‌ను ''జిమ్-కం-ఇండోర్ షటిల్ కోర్టు'' కు యివ్వవలసినదిగా కోరియున్నారు.

ది.20-8-2006న గల ఆఫీసు వారి లేఖ ప్రకారము సదరు అసోసియేషన్ నందు గల సభ్యులందరితో సంతకములతోనూ అనగా ఆ లే-అవుట్ నందు గల ప్లాటు యజమానులతో మరియు ధ్యాన మందిరమునకు రూ.6,05,000/-లు, జిమ్-కం-ఇండోర్ స్టేడియంనకు రూ.4,99,400/-లకు అంచనాలను తయారు చేయించి నాగార్జున నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారు ఈ కార్యాలయమునకు సమర్పించియున్నారు.

గవర్నమెంటు వారు జి.ఓ.యం.ఎస్.నెం.72, యం.ఏ., ది.20-2-2002న గల ఉత్తర్వులలో లే-అవుట్లలో గల రిజర్వుడు ఓపెన స్థలములను పార్కులకు, ప్లే గ్రౌండ్స్, కమ్యూనిటీ స్ట్రక్చర్స్, అర్బన్ ఫారెస్టరీ మరియు ఆ విధమైన ఇకో కన్జర్వేషన్ ప్రోగ్రామ్‌లకు తప్ప యితరములకు ఉపయోగించకూడదని ఆదేశములు జారీచేసియున్నారు.

నాగార్జున నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారికి ఎల్.పి. నెం.42/80లో గల ఓపెన్ ప్లేస్ సుమారు ఒక ఎకరములో దక్షిణము వైపు 25 సెంట్లను మాత్రమే ధ్యాన మందిరము మరియు జిమ్-కం-ఇండోర్ స్టేడియం నిర్మించుటకు గవర్నమెంటు వారి ఉత్తర్వులలో పేర్కొన్న కమ్యూనిటీ స్ట్రక్చర్సు క్రిందకు వస్తుంది కనుక వారికి ఈ క్రింద నియమ నిబంధనలకు లోబడి యిచ్చుటకు కౌన్సిల్ వారి ముందుంచడ మైనది.

1) నగరపాలక సంస్థ సదరు భవన నిర్మాణమునకు కేటాయించిన స్థలము పైన, ప్రతిపాదిత కట్టడములపైన పూర్తి హక్కులు కలిగియుండును.
2) సదరు స్థలమును గానీ, కట్టడమును గానీ ఎవరికి వెల్ఫేర్ అసోసియేషన్ వారు లీజుకు యివ్వరాదు.
3) సదరు కట్టడములను నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగము వారి పర్యవేక్షణలో నిర్మించవలయును.
4) సదరు అభివృద్ధి కమిటీ నందు గౌ॥ మేయరు, కమీషనర్ మరియు వార్డు కార్పొరేటర్ గార్లు మెంబర్లుగా ఉండవలయును.
5) ప్రతి సంవత్సరము ఆడిట్ కాబడిన అక్కౌంట్స్‌లను నగరపాలక సంస్థకు సమర్పించవలెను.
6) లే-అవుట్ రిజర్వు స్థలము నందు పర్యావరణ నిమిత్తము ప్రతిపాదిత సామాజిక నిర్మాణములకు చుట్టూ మరియూ మిగిలిన ఓపెన్ స్పేస్ నందు అసోసియేషన్ వారు మొక్కలు పెంచవలయును.
7) పై అభివృద్ధి పనులు చేపట్టినప్పటికీ సదరు స్థలముపై గానీ, నిర్మాణముపై గానీ నాగార్జున నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వార్కి ఏ విధమైన యాజమాన్యపు హక్కులు సంక్రమించవు.

(ఆర్.సి.జి7-48365/2006).

(కార్పోరేషన్ వారి తీర్మానము నెం.458, తేది: 05-01-2007 నందు వాయిదా వేయడమైనది)

**5/532-** కె.ఎల్.రావు నగర్ 7వ లైను నందు నివశించుచున్న శ్రీమతి కె.సత్యవతి తదితరులు తాము గత **30** సం.ముల నుండి పూరిళ్ళు, రేకుల షెడ్లు నిర్మించుకొని నివశిస్తున్నామనియూ నామ మాత్రపు రుసుము చెల్లింపుపై తమకు పట్టాలు యిప్పించవలసినదిగా కోరియున్నారు.

అందుపై సర్వే రికార్డును పరిశీలించగా సదరు స్థలము విధ్యాధరపురం గ్రామ ఆర్.ఎస్. నెం.**162/2** పార్టు మరియు **164/1** పార్టు అయి **1964**లో డిటైల్డు సర్వే ప్రకారము రెవిన్యూ వార్డు నెం.**13**, బ్లాకు నెం.**22**, ఎన్.టి.ఎస్. నెం.లు **9** మరియు **10**గా నమోదు అయి వున్నవి. ఈ 7వ లైను స్థలము గతములో ఎసి.**11.19** సెంట్లు భూమికి ఎల్.పి. నెం.**118/66** గా లే-అవుట్ కాబడి యిళ్ళ పట్టాలు మంజూరు చేయబడినదానిలో భాగమైయుండి, లే-అవుట్‌లో కొంత భాగము **38** మంది ఆక్రమణదారులు గత **30** సం.ముల నుండి నివశించుచున్నట్లుగా సర్వే యందు తెలిసినది. (జాబితా జతపరచబడినది). మునిసిపల్ స్థలము యందు నివశించు వారికి పట్టాలు యిచ్చు విషయము నందు మార్కెట్ రేటు యివ్వవలసినదిగా ఆదేశించిన కమీషనర్ గారి ఆదేశము చదవడమైనది.

సదరు జాబితా నందు చూపబడిన ఆక్రమణదారుల స్థలమును ప్రస్తుత బేసిక్ విలువ రూ.**3400/-**లు చదరపు గజమునకు ఒక్కింటికి చొప్పున చెల్లింపుపై వారు ఆక్రమించిన స్థలములను రెగ్యులరైజ్‌చేసి వారికి పట్టాలు రిజిష్టరు చేయు విషయమై తగు నిర్ణయము తీసుకొనవలసినదిగా కౌన్సిల్ వారి ముందుంచబడిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి**1-61771/2006**).

(కార్పోరేషన్ వారి తీర్మానము నెం.**459**, తేది: **05-01-2007** నందు వాయిదా వేయడమైనది)

**6/533-** విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని కృష్ణానది ఒడ్డున అనుబంధ కాల్వ గట్లపైన మరియు యితర అభ్యంతర కరమైన స్థలములో ఆక్రమించుకొని నివాసము ఏర్పచుకొనియున్న వారిని ఆయా ప్రదేశముల నుండి తొలగించి ప్రత్యామ్నాయంగా కొన్ని మున్సిపల్ / అర్బన్ ల్యాండ్ సీలింగ్ గవర్నమెంట్ స్థలములు గుర్తించి తాత్కాలికముగా పునరావాసము (Rehabilitation) ఏర్పాటు చేయడమైనది మరియు ఈ ప్రాంతాలలో ఓ.డి.ఎ. ఫండ్స్‌తో మౌళిక సదుపాయములు కల్పించడమైనది.

గతములో యిటువంటి కొన్ని Rehabilitation కాలనీలను గుర్తించి ప్రభుత్వము వారి అనుమతితో వారు నిర్ణయించిన రేటు ప్రకారము లబ్దిదారులకు వారి వారి పేరున స్థలమును రిజిస్ట్రేషన్ చేయబడుచున్నది. ఈ విధముగా బాడవపేటలో ప్రభుత్వము వారి అనుమతితో రిజిష్టరు చేయుటకు కలెక్టరు గారి అనుమతి కోరడమైనది. మరియు కస్తూరిబాయి పేట రెడ్ సర్కిల్ దగ్గర రిజిస్ట్రేషన్ కొరకు ప్రభుత్వ అనుమతి కోరి యున్నాము. యింకనూ యిటువంటి ప్రక్రియ మిగిలిన కాలనీలలో చేపట్టవలసియున్నది. మరియు ఈ విషయమై కాలనీవాసులు, వార్డు కార్పొరేటర్లు మరియు ప్రజా ప్రతినిధులు తరచుగా స్థలము రిజిస్ట్రేషన్ చేయవలయునని కోరుతున్నారు.

యిందులో భాగముగా అక్టోబరు నెలలో జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశములో శ్రీ దోనేపూడి శంకర్, కార్పోరేటర్ వారి ద్వారా ప్రతిపాదించిన రాజరాజేశ్వరిపేటలో గల **143** మంది కాలనీవాసులకు, వారు నివసించుచోట స్థలమును రేటు నిర్ణయించి ప్రభుత్వ అనుమతితో రిజిస్ట్రేషన్ చేయుటకు కౌన్సిల్ రిజొల్యూషన్ నెం.**293**, తేది: **5-10-06**న ఆమోదించబడియున్నది.

యిదే విధముగా పట్టణములోని మరికొన్ని ప్రత్యామ్నాయ కాలనీవాసులకు పట్టాలు యిచ్చుట కాని, రిజిస్ట్రేషన్ చేయుట కానీ జరుగవలసియున్నది. వాటి వివరములు క్రింద చూపడమైనది.

| వరుస సంఖ్య | ప్రత్యామ్నాయ కాలనీ పేరు | సర్వే నెం. | ఏరియా వివరము/ క్లాసిఫికేషన్ | షుమారుగా నివాసుల సంఖ్య | ULC వారి అనుమతి వివరములు |
|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) |
| 1. | భగత్‌సింగ్ నగర్ కబేలా రోడ్డు | ఆర్.ఎస్. నెం.4/12బి | విధ్యాధరపురం అర్బన్ ల్యాండ్ సీలింగ్ ల్యాండ్ | 53 | CC.1420/76 in G.O.Ms.No. 746/Rev. UC1, dt.27-5-82 |

| (1) | (2) | (3) | (4) | (5) | (6) |
|---|---|---|---|---|---|
| 2. | రోటరీ నగర్ | ఆర్.ఎస్. నెం.9/1బి | విధ్యాధరపురం అర్బన్ ల్యాండ్ సీలింగ్ ల్యాండ్ | 53 | CC.1420/76 in G.O.Ms.No. 746/Rev. UC1, dt.27-5-82 |
| 3. | బ్రహ్మయ్య కాలనీ, కబేళా రోడ్డు. | ఆర్.ఎస్. నెం.4/1బి, ఆర్.ఎస్. నెం.5/1బి | విధ్యాధరపురం అర్బన్ ల్యాండ్ సీలింగ్ ల్యాండ్ | 24 | 532/76 in G.O.Ms.No. 335/Rev. UC1, dt.16-4-90 |
| 4. | కబేళా సెంటర్, పెట్రోల్ బంకు ప్రక్కన. | ఆర్.ఎస్. నెం.4/8, 4/7ఎ,4/1ఎ1, 4/42బి. | విధ్యాధరపురం అర్బన్ ల్యాండ్ సీలింగ్ ల్యాండ్ | 16 | CC.1420/76 in G.O.Ms.No. 746/Rev. UC1, dt.27-5-82 |
| 5. | కబేళా సెంటర్ మసీదు వెనుక భాగము | ఆర్.ఎస్. నెం.7/1ఎ1 | విధ్యాధరపురం అర్బన్ ల్యాండ్ సీలింగ్ ల్యాండ్ | 11 | 1538/76 in G.O.Ms.No. 1888/Rev. UC1, dt.1-8-72 |
| 6. | సిండికేట్ బ్యాంకు కాలనీ. | ఆర్.ఎస్. నెం.149/1 | విధ్యాధరపురం | 64 | Municipal and Layout open space. |
| 7. | సుందరయ్య నగర్, 24 గజములలో ఉన్నవారు. | ఆర్.ఎస్. నెం.59, 60, 61, 62 | పాయకాపురం, మున్సిపల్ ల్యాండ్ | 50 | Municipal land |
| 8. | సుందరయ్య నగర్, 50 గజములలో ఉన్నవారు. | ఆర్.ఎస్. నెం.59, 60, 61, 62 | పాయకాపురం, మున్సిపల్ ల్యాండ్ | 19 | Municipal land |
| 9. | వడ్డెర కాలనీ డాబా కొట్లు సెంటర్, సింగ్ నగర్. | 17పి ముత్యాలంపాడు | మున్సిపల్ ల్యాండ్ | 135 | Municipal land |
| 10. | రెల్లీ కాలనీ. | ఆర్.ఎస్. నెం.169 (పి) | రెవిన్యూ ల్యాండ్ | 69 | Revenue Poramboke |

కావున సదరు పై తెలియపరచిన ఏరియాలలో పట్టాలు యిచ్చు విషయము మరియు రేటు నిర్ణయించుటకు కౌన్సిల్ ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.నెం.జి1-27160/06) (కార్పోరేషన్ వారి తీర్మానము నెం.524, తేది: 06-01-2007 నందు వాయిదా వేయడమైనది)

7/534- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన అనేక ఖాళీ స్థలములు నిరుపయోగముగా వుండి, వాటిపై ఏ విధమైన ఆదాయము రాకపోవుటయే గాక కొంత మేర ఆక్రమణలు జరుగుటకు అవకాశము కూడా కలదనియూ,

అందుపై సదరు ఖాళీ స్థలములు అతి విలువైనవి అయి వుండి, వాటిపై ఏ విధమైన ఆదాయము రాకపోవుటచే సదరు స్థలములలో కొన్నింటిని గరిష్ఠ స్థాయిలో ఉపయోగించుకొనుటకుగాను అందు వివిధ రకములైన ఆదాయ వనరులు ఇచ్చు నిర్మాణములు చేపట్టవలసిన అవసరము ఎంతైనా కలదనియూ,

కావున సదరు స్థలములను పై విధముగా అభివృద్ధిచేయు క్రమములో ప్రస్తుతము కార్పొరేషన్ వారి ఆర్థిక వనరులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వముచే ప్రోత్సహించబడుచున్న ప్రైవేటు సంస్థల భాగస్వామ్యముతో PPP విధానములో (పబ్లిక్- ప్రైవేట్ పార్ట్నర్ షిప్) అత్యాధునిక షాపింగ్ మాల్స్, మల్టీప్లెక్స్‌లు, రెసిడెన్సియల్ అపార్ట్‌మెంట్లు, అప్ మార్కెట్స్ మొదలగు నిర్మాణములు చేపట్టి కార్పొరేషన్‌కు ఆదాయ వనరులు వచ్చుటకు హైదరాబాద్ మరియు విశాఖ నగరములలో PPP విధానములో చేపట్టిన చర్యలను స్ఫూర్తిగా తీసుకొని

ఇచ్చుట కూడా తగిన చర్యలు తీసుకొనబడుచున్నవనియూ,

అందుకుగాను బృంధావన కాలనీ ఆఫీసర్స్ క్వార్టర్స్ 'ఎ' బ్లాకు నందు గల **1532** చ॥ గజముల స్థలము ప్రస్తుతము నిరుపయోగముగా వుండి ఏ విధమైన ఆదాయము రాక నివాసయోగ్యముగా లేక పోవుట వలన సదరు క్వార్టర్స్ యందు రెసిడెన్షియల్ అపార్టుమెంటును నిర్మించి బిల్డ్ మరియు షేర్ PPP విధానములో క్వార్టర్స్ నిర్మించుటకు తదుపరి చర్యలకుగాను ఈ క్రింది అధికారులతో PPP కమిటీ ఏర్పాటు చేయుట జరిగినది.

**1)** కమీషనర్ .. కమిటీ ఛైర్మన్; **2)** చీఫ్ ఇంజనీర్ ..మెంబర్; **3)** ఎడిషనల్ కమీషనర్(ఆర్)..మెంబర్; **4)** సిటీ ప్లానరు .. మెంబర్ **5)** ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ .. మెంబర్

అందుపై వివిధ ప్రభుత్వ సంస్థలకు మరియు వివిధ జిల్లాల అడ్మినిస్ట్రేషన్స్‌కు కన్సల్‌టెంటుగా వ్యవహరిస్తున్న APITCO (ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ టెక్నికల్ కన్సల్‌టెన్సీ ఆర్గనైజేషన్) హైదరాబాద్ వారికి కన్సల్‌టెన్సీ బాధ్యతలను అప్పగించుట జరిగినదనియూ, తదుపరి ది.**24-4-2006**న ఆసక్తి గల బిడ్డర్స్ నుండి EOI (ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్) ను కోరుచూ పత్రికా ప్రకటన ఇచ్చుట జరిగియున్నది.

సదరు EOI పత్రికా ప్రకటనకు స్పందనగా అప్లికేషన్ ఒక్కింటికి రూ.**2,000/-**లు చొప్పున **20** మంది బిడ్డర్స్ బిడ్ అప్లికేషన్స్ కొనుగోలు చేసినారనియూ,

తదుపరి పూర్తి చేసిన అప్లికేషన్స్ ఆఫీసుకు సమర్పించుటకు నిర్ణీత గడువైన ది.**10-05-2006** లోపల **18** మంది బిడ్డర్స్ అప్లికేషన్స్ దాఖలు చేసినారనియూ,

అందుపై సదరు **18** మంది బిడ్ అప్లికేషన్‌లను ది.**10-05-2006**న పి.పి.పి కమిటీ సమక్షములో తెరచి, పరిశీలన జరిపి షార్ట్ లిస్టు తయారు చేయుటకై APITCO కన్సల్‌టెన్సీ, హైదరాబాద్ వారకి రిఫర్ చేయుట జరిగినదనియూ, అందుపై APITCO కన్సల్‌టెంట్స్ వివిధ అంశములను పరిశీలించి సమర్పించిన షార్ట్ లిస్టెడ్ బిడ్స్ వివరములను ది.**21-06-2006**న జరిగిన కమిటీ మీటింగ్ నందు వుంచి సదరు షార్ట్ లిస్టెడ్ ప్రక్రియలో సెలక్టైన **12** మంది బిడ్డర్స్‌ను ఒక్కొక్కరు రూ.**10,000/-**లు చెల్లించి RFP (రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్) డాక్యుమెంట్స్ కొనుగోలుచేసి బిడ్స్ దాఖలు చేయవలసినదిగా కోరడమైనదనియూ,

అందుపై ఒక్కొక్క RFP డాక్యుమెంట్‌కు రూ.**10,000/-**లు చెల్లించి **8** మంది బిడ్డర్స్ పాల్గొని యున్నారు.

అందుపై ది.**24-5-2006**న సదరు **8** మంది బిడ్డర్స్‌తో ప్రీబిడ్ మీటింగ్ ఏర్పాటు చేయుట జరిగినది, తదుపరి ఒక్కొక్క బిడ్డర్ రూ.**25,000/-**లు అప్రైజల్ ఫీజుగా చెల్లించుచూ, తమ తమ కంపెనీల తరపున **1)** టెక్నికల్ ప్రపోజల్, **2)** బిజినెస్ ప్రపోజల్, **3)** ఫైనాన్షియల్ ప్రప్రోజల్స్ గల సీల్డ్ కవర్లు ఈ క్రింది **4**గురు దాఖలు చేసినారు :

**1)** యస్.వి.సి. కన్‌స్ట్రక్షన్స్, హైదరాబాద్; **2)** అంబికా గ్రూప్, ఏలూరు
**3)** రామ్‌కో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్, హైదరాబాద్; **4)** వినాయ్‌గర్ ప్రమోటర్స్, విశాఖపట్నం

అందుపై ది.**08-08-2006** న జరిగిన కమిటీ మీటింగ్ నందు సదరు బిడ్డర్స్ సమర్పించిన కవర్-**1**(టెక్నికల్ ప్రప్రోజల్)ను బిడ్డర్స్ సమక్షమున ఓపెన్‌చేసి, వారు సమర్పించిన ప్రజెంటేషన్స్‌ను పరిశీలించి ఎపిట్కో వారి సహకారముతో షార్ట్ లిస్టెడ్ చేయగా, శ్రీ అంబికా గ్రూపు వారు సదరు ఇవల్యూషన్ రిపోర్టు నందు తగు అనుభవము ఉన్నట్లు చూపనందున, వారిని బిడ్ ప్రాసెస్ నుండి తొలగించుట జరిగినది.

తదుపరి ది.**26-8-06**న జరిగిన కమిటీ మీటింగ్‌లో ఇవల్యూషన్ రిపోర్టులో పాసైన ముగ్గురు బిడ్డర్స్ యొక్క కవర్-**2** (బిజినెస్ ప్రప్రోజల్స్)ను బిడ్డర్స్ సమక్షములో ఓపెన్ చేయుట జరిగినదనియూ,

తదుపరి ఆ బిజినెస్ ప్రపోజల్స్‌ను ఎపిట్కో సహకారముతో పరిశీలించి ఎవల్యూషన్ రిపోర్టు తయారు చేయగా, సదరు ఎవల్యూషన్ రిపోర్టులో మెస్సర్స్ ఎస్.వి.ఇ.సి. కన్‌స్ట్రక్షన్స్, హైదరాబాద్ వారు బిల్డింగ్ రూల్స్ అనుసరించుటలో ఫెయిలైనందున వారిని బిడ్ ప్రాసెస్ నుండి తొలగించుట జరిగినది. సదరు ఎవల్యూషన్ రిపోర్టులో పాసైన **1)** మెస్సర్స్ రాంకో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ మరియు **2)** వినాయ్‌గర్ ప్రమోటర్స్ వారిని ఫైనల్ బిడ్ మీటింగ్‌యైన కవర్-**3** ఓపెనింగ్‌కు ఆహ్వానించుట జరిగినది.

అందుపై ది.**07-09-06**న జరిగిన ఫైనల్ బిడ్ కమిటీ మీటింగ్ నందు సదరు కవర్-**3** (ఫైనాన్సియల్ ప్రపోజల్) పై ఇరువురి బిడ్డర్స్ సమక్షములో ఓపెన్ చేసి, సదరు ప్రపోజల్స్‌ను ఎపిట్కో వారితో కలసి పరిశీలించుట జరిగినది. దానిపై ఎపిట్కో వారు ఇచ్చిన ఇవల్యూషన్ రిపోర్టు ప్రకారము మెస్సర్స్ రాంకో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వారు **47%** బిల్టప్ ఏరియా షేర్ మాత్రమే కార్పొరేషన్ వారికి ఇచ్చుటకు ఆఫర్‌చేసి, ఫైనాన్షియల్

ప్రపోజల్స్ సరిగా సమర్పించనందున వారిని బిడ్ ప్రాసెస్ నుండి తొలగించటమైనది.

మరియు మెస్సర్స్ వినాయ్‌గర్ ప్రమోటర్, విశాఖపట్నం వారు రూ.3.00 కోట్లు ఖర్చుతో సదరు అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌ను 12 నెలల్లో పూర్తి చేసెదమనియూ మరియు 48.88% బిల్టప్ ఏరియా షేర్‌ను కార్పొరేషన్‌కు ఇచ్చుటకు అంగీకరించియున్నారు. అందువలన కార్పొరేషన్‌కు 17,597 చ॥ అడుగుల బిల్టప్ ఏరియా గల పూర్తి స్థాయి అత్యాధునిక 3 బెడ్ రూమ్ అపార్టుమెంట్లు .. 10 నెంబర్లు; మరియు 2 బెడ్ రూమ్ అపార్ట్‌మెంట్స్ .. 2 నెంబర్లు వచ్చును. వానిని నగరపాలక సంస్థ యొక్క ఆఫీసర్స్ క్వార్టర్స్‌గా ఉపయోగించు కొనవచ్చును. లేదా సదరు అపార్టుమెంట్లు అద్దెకిచ్చినచో నెలకు రూ.1,00,000/-ల చొప్పున అద్దె రాగలదు. సదరు ఏరియాలో వున్న డిమాండు ప్రకారము 3 బెడ్ రూమ్ అపార్ట్‌మెంట్ (1600 చ॥ అ॥) ఒక్కింటికి 35 - 40 లక్షల రూపాయలు మరియు 2 బెడ్ రూమ్ అపార్టుమెంట్ (800 చ॥ అ॥) ఒక్కింటికి 25-30 లక్షలు రూపాయలు వరకు రేటు రాగలదు. వెరశి వీటి అమ్మకపు విలువ రూ.4 నుండి 4.50 కోట్ల రూపాయలుగా కలదు.

కావున సదరు మెస్సర్స్ వినాయ్‌గర్ ప్రమోటర్స్ బిల్డర్స్, విశాఖపట్నం వారు టెక్నికల్ బిజినెస్ ప్రపోజల్స్ ఇవల్యూషన్ రిపోర్టులలో పాసై ఫైనలుగా హైయస్ట్ ఫైనాన్షియల్ బిడ్డర్‌గా వచ్చినందున, బృంధావన్ కాలనీలో ప్రతిపాదిత రెసిడెన్షియల్ కాంప్లెక్స్ ప్రాజెక్టును బిల్ట్ మరియు షేర్ పిపిపి పద్ధతిలో నిర్మాణము చేయుటకుగాను వారికి లెటర్ ఆఫ్ అవార్డు ఇచ్చుటకు ప్రభుత్వము వారిని కోరుటకు అంగీకరించు విషయములో తగు నిర్ణయము కోరుతూ కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

అందుపై ది.06-10-2006న జరిగిన సమావేశములో సి.ఆర్.నెం.286 నందు ఆఫీసు సూచన ఆమోదించుటకు ప్రతిపాదించగా, సదరు అంశముపై చర్చకు తీసుకొని శ్రీ పి.గౌతమ్ రెడ్డి, 44వ డివిజన్ మెంబర్ గారు ఆఫీసు వారి ప్రతిపాదనను తిరస్కరిస్తూ సవరణ పెట్టగా, సవరణ తీర్మానము ఆమోదించబడినది.

కావున ఆఫీసు అంశమును పునః పరిశీలన కొరకు కార్పొరేషన్ వారి ముందు వుంచడమైనది.

(ఆర్.సి.జి2-44842/05-(1).

(ఈ అంశమునకు సంబంధించిన విషయమును అన్ని పక్షముల సభ్యులు వెలుబుచ్చిన అభిప్రాయములను పరిగణలోనికి తీసుకొని ఈ అంశమును తీర్మానము నెం.457, తేది:05-01-07 నందు జరిగిన సమావేశములో నిరాకరిస్తూ, తదుపరి సమావేశము నందు ప్రవేశపెట్టవలసినదిగా తీర్మానించడమైనది)

8/535- శ్రీ పత్తి నాగేశ్వర రావు, 28వ వార్డు కార్పొరేటర్ గారు తమ లేఖ తేది: 2-01-07 నందు తమ వార్డు నందు హౌసింగ్ బోర్డు ప్రక్కన మహమ్మదీయ కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ అను లేఅవుట్ నెం.53/89 ఉన్నదని దాని యందు ఉన్న షుమారు 350 ప్లాట్లలో 50 ప్లాట్లకు నగరపాలక సంస్థ వారు భవన నిర్మాణమునకు అనుమతి మంజూరు చేసియున్నారని, కాని ఈ మధ్య సరియైన కారణము లేకుండా ప్లానులు మంజూరు చేయుట నిలిపివేసియున్నారని, మరియు సదరు విషయమును పరిశీలించి ప్లానులు మంజూరు చేయు నిమిత్తము కౌన్సిల్ వారి ముందు ప్రతిపాదించవలసినదిగా కోరిన లేఖ చదవడమైనది.

అందుపై సర్వే నెం.63, భవానీపురం నందు మహమ్మదీయ కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ వారు లేఅవుట్‌ను ఎల్.పి. నెం.53/89 అప్రూవ్ కాబడినదని, అందులో కార్పొరేషన్ వారు ఇంతకు మునుపు ప్లానులు మంజూరు చేసినారని కాని ప్రస్తుతము స్పెషల్ ఆఫీసర్, అర్బన్ ల్యాండ్ సీలింగ్ వారి ఆదేశముల మేరకు ప్లానుల మంజూరు నిలిపివేసినారని తెలుపడమైనది. ప్లానులు మంజూరు చేయనందున సదరు లేఅవుట్ నందు కొందరు భవన నిర్మాణము చేపట్టినప్పుడు, నగరపాలక సంస్థ వారు పనిని నిలుపుదల చేయుట వలన ప్రజలకు తీవ్ర అసంతృప్తి కలుగుచున్నది. మరియు నగరపాలక సంస్థ వారు ప్లానులు మంజూరు చేసినచో నగరపాలక సంస్థకు బెటర్‌మెంట్ ఛార్జీలు మరియు ఇతర భవన నిర్మాణ ఫీజుల మూలముగా షుమారు 50 లక్షల రూపాయల ఆదాయము వచ్చును. మరియు సదరు లేఅవుట్ నందు భవన నిర్మాణమునకు అనుమతి ఇవ్వనందున ఈ ప్రాంతము అభివృద్ధి చెందక అనారోగ్య పరిస్థితి నెలకొని వున్నందున చదరపు గజమునకు బెటర్‌మెంట్ ఛార్జీలు కట్టించుకొని బిల్డింగ్ ప్లానులు మంజూరు చేయవలసినదిగా తీర్మానము నెం.361, తేది: 25-2-2004 నందు ఆమోదము తెలిపినారు. సదరు ఆమోదము ప్రకారము సుమారు 40 భవనములకు, నిర్మాణముల అనుమతి ఇచ్చినారు.

కాని స్పెషల్ ఆఫీసర్, అర్బన్ ల్యాండ్ సీలింగ్ వారి లేఖ నెం. ఆర్.సి.బి1-105/86, తేది: 1-7-06 నందు మహమ్మదీయ కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ వారికి మరియు లక్ష్మీ శ్రీనివాస కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ వారికి స్థల యాజమాన్యపు హక్కు విషయములో ఓ.ఎస్.నెం.449/1984, డబ్ల్యు.ఎ.నెం.1391/84 మరియు ఎ.ఎస్.యం.పి.నెం.2371/2005 నందు కోర్టులో పెండింగ్ వున్నందున భవన నిర్మాణ అనుమతులు నిలుపుదల చేయవలసినదిగా కోరిన లేఖ చదవడమైనది.

పై తెలిపిన విషయములను దృష్టిలో వుంచుకొని భవన నిర్మాణ అనుమతులు యిచ్చు విషయములో సముచిత నిర్ణయము తీసికొనుటకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది. (ఆర్.సి.జి1-43629/1985).

9/536- కౌన్సిల్ వారి తీర్మానము నెం.310, ది.27-10-05ను చదవడమైనది.

శ్రీమతి పి.దుర్గాభవాని, 53వ డివిజన్ కార్పోరేటర్ గారు వారు తమ ప్రతిపాదన ది.21-10-05లో యం.కె.బేగ్ స్కూలు కాంప్లెక్స్‌లో ప్రజల అవసరార్థం రీడింగ్ రూమ్ ఏర్పాటు చేయాలని, గ్రౌండ్ మరమత్తులు చేయించాలని, పాడైన షెడ్డును మరమత్తు చేయించాలని మరియు యం.కె.బేగ్ స్కూలు విద్యార్థులకు బెంచీలు, ఫ్యాన్లు, టాయిలెట్స్‌ను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించటమైనది. అందుపై కౌన్సిల్ వారు తీర్మానము నెం.310, ది.27-1-05లో ఆఫీసు వారి రిమార్కులు కోరినారు.

అందుపై సదరు తీర్మానమును ఇ.ఇ.-2 వారి రిమార్కులతో పై ప్రతిపాదనకు ఎస్టిమేట్స్‌ను తయారుచేసి, మొత్తమును తెలిపినారు. అందుపై ఇంజనీరింగ్ అధికారులు వారి రిమార్కులను ఈ క్రింది విధముగా తెలియజేసియున్నారు.

| | | |
|---|---|---|
| 1) 53వ డివిజన్ అజిత్‌సింగ్ నగర్‌లోని యం.కె.బేగ్ స్కూలు ప్రాంగణములో రీడింగ్ రూము నిర్మాణమునకు. | .. | రూ.2,20,000-00 |
| 2) షెడ్డు రిపేర్సు, బాత్‌రూమ్స్, వాటర్ మరియు ఫ్యాన్లు, వసతుల ఏర్పాటునకు. | .. | రూ. 82,000-00 |
| 3) గ్రౌండ్ ఎత్తు పెంచుటకు | .. | రూ.1,18,000-00 |
| 4) 1500 విద్యార్థులకు ఫర్నిచర్ (డ్యూయల్ డెస్కులు) ఏర్పాటునకు: | | రూ.17,01,000-00 |
| | | రూ.21,21,000-00 |

కావున, సదరు విషయమును కౌన్సిల్ వారికి తెలియజేయుచూ వ్రాసిన ఆఫీసు సూచన చదవటమైనది. (ఆర్.సి.సి3-12496/05).

<u>శ్రీమతి పిల్లి లక్ష్మీ తులసీ, 45వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-</u>

10/537- నగరపాలక సంస్థకు చెందిన కాంప్లెక్సుల నుండి ప్రభుత్వ కార్యాలయాలు అద్దెలు బకాయిలు పడి ఖాళీచేసి ప్రైవేటు బిల్డింగ్‌లలోకి మారుచున్నారు. దీనికి ప్రధాన కారణం కార్పోరేషన్ యాక్టు ప్రకారం ఉన్న ప్రతి మూడు సంవత్సరాలకి 33 శాతం అద్దె పెంచడం. రాష్ట్ర ప్రభుత్వ జి.ఓ.ఎమ్.ఎస్.నెం.35, తేది.27-02-1997 ప్రకారం ఒక చదరపు అడుగునకు రూ.3.50 పైసలు మించకూడదని ప్రతి రెండు సంవత్సరాలకి 5 శాతం పెంచమని ప్రభుత్వ ఉత్తర్వులలో పేర్కొన్నారు. ఆ రూల్ ప్రకారం వాళ్ళు డ్రాచేసి అద్దెలు చెల్లిస్తున్నారు. కార్పోరేషన్ యాక్ట్ ప్రకారం పెంచిన అద్దె చెల్లించమని నోటీసు ఇచ్చినా సంబంధిత అధికార్లు అదనపు బడ్జెట్ కేటాయించమని వారి వారిపై అధికారులకు (Head of Department) తెలియజేసిన వాళ్ళ కున్న ఉత్తర్వుల ప్రకారం పెరిగిన అద్దె మంజూరు కావడం లేదు. దీని వలన కార్పోరేషన్‌కు లక్షలాది రూపాయలు బకాయిలు పడి, చెల్లించలేక ప్రభుత్వ కార్యాలయాలు ఖాళీ చేస్తున్నారు. త్వరలో మరి కొంత మంది ఖాళీ చేసి వెళ్ళే ప్రమాదముంది. కావున ఈ సమస్యకు పరిష్కారం కౌన్సిల్‌లో చర్చించి రాష్ట్ర ప్రభుత్వముతో సంప్రదింపులు జరిపి ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు ఖాళీ చెయ్యకుండా మరియు ప్రైవేటు బిల్డింగ్‌లలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను ఖాళీగా ఉన్న

మున్సిపల్ కాంప్లెక్స్‌లలోకి తిరిగి తీసుకురావలసినదిగాను తద్వారా నగరపాలక సంస్థ ఆదాయం పెంచాలని కౌన్సిల్ వారిని కోరుచూ ప్రతిపాదించడమైనది.
(కార్పొరేషన్ వారి తీర్మానము నెం.478, తేది: 06-01-2007 నందు వాయిదా వేయడమైనది).

శ్రీమతి పిల్లి లక్ష్మి తులసీ, 45వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

11/538- నగరములోని రోడ్ల ప్రక్కన వ్యర్థాలను ఇష్టానుసారంగా పడవేసే పద్ధతికి స్వస్తి పలికేందుకు, డిల్లీ మోడల్, చెత్త సేకరణ డబ్బాలు "లిట్టర్ బిన్లు"ను ఏర్పాటు చేయవలసినదిగాను ఇటీవల డిల్లీ మున్సిపల్ కార్పోరేషన్‌లో చేపట్టి విజయవంతముగా నడుస్తూ హైదరాబాద్‌లో కూడా ప్రవేశపెడుతున్న నేపథ్యంలో నగరములో కూడా పబ్లిక్, ప్రైవేటు సంస్థలను ప్రకటనల కోసం ఆహ్వానించి వారి ద్వారా తడి, పొడి చెత్తను వేర్వేరుగా నిలువ చేసే ఈ "లిట్టర్ బిన్లు"ను ప్రధాన వ్యాపార కేంద్రముల ప్రాంతాలలో షాపింగ్ కాంప్లెక్స్‌లలోను ఫ్లాట్ ఓనర్లు మరియు బిల్డర్ల సహకారముతో అపార్ట్‌మెంట్‌ల వద్ద ఏర్పాటు చేయవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుచూ ప్రతిపాదించడమైనది.

12/539- 45వ డివిజన్, మధురానగర్, పసుపుతోటలో గల "0" నెంబరు లైను లోని డోర్ నెం.21-9/3-25-C/4 ఇంటి ఎదురు రోడ్డు నెం. 21-9/3-5A (3వ రోడ్డు ) వరకు గల అడ్డ రోడ్డులో రబ్బిష్ రోడ్డు నిర్మించవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుచూ ప్రతిపాదించడమైనది.

13/540- 45వ డివిజన్, మధురానగర్, నేతాజీ రోడ్డు లోని గద్దె వెంకట్రామయ్య పార్కు ఎదురు రోడ్డులో డోరు నెం. 21-13-94 I నుండి డోరు నెం. 21-13-94 G/2 వరకు సైడ్ డ్రైయిన్ నిర్మించవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుచూ ప్రతిపాదించడమైనది.

శ్రీ ఉమ్మడిశెట్టి బహుదూర్, 14వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

14/541- 13వ డివిజన్ నుండి 24వ డివిజన్ వరకు 2వ వార్డు కమిటీ ఆఫీసు ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియములో ఏర్పాటు చేయడం జరిగినది. 1 నుండి 24 డివిజన్ల వరకు సర్కిల్-3లో అడ్మినిస్ట్రేషన్ విభాగాలు ఉన్నందున 2వ వార్డు కమిటీ కార్యాలయాన్ని కూడా సర్కిల్-3 కార్యాలయములో ఏర్పాటు చేయగలరని ప్రతిపాదించడమైనది.

15/542- నగరపాలక సంస్థచే ఇవ్వబడు వృద్ధులు, వితంతువులు మరియు వికలాంగుల పెన్షన్లు, బ్యాంకుల ద్వారా ఇవ్వవలెనని కృష్ణాజిల్లా కలెక్టరు గారి ఆదేశానుసారం ఇవ్వడం జరుగుతున్నది అని చెప్పినందున, విజయవాడలో చాలా వార్డులలో బ్యాంకు సౌకర్యాలు లేనందువలన వృద్ధులు, వితంతువులు మరియు వికలాంగులు పెన్షన్లకు వెళ్ళడం చాలా సుదూర ప్రయాణం, ఖర్చు మరియు ట్రాఫిక్ ఇబ్బందులు మరియు నడవలేని వృద్ధులు, వికలాంగులకు చాలా ఇబ్బంది కలుగుతుంది. కనుక పెన్షన్లు వారి వారి గృహాముల దగ్గర ఇచ్చే విధముగా ప్రతిపాదన చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

16/543- నగరపాలక సంస్థ డ్వాక్రా, సి.యం.ఇ.వై. సిబ్బందికి ఇటివల కాలములో రోజూ 4 సార్లు మస్తరుకు రావలసి వస్తున్నది. కొన్ని కొన్ని శానిటరీ డివిజన్‌లు చాలా పెద్దవిగా ఉన్నవి. పెద్దవిగా వున్న డివిజన్‌లు 4 సార్లు మస్తరుకు రావలయునన్నా సుదూరం అవుతున్న కారణముగా వారు కొంత అలసటకు గుర్రై రోజువారీ చేసే పనులలో ఇబ్బందిపడుట జరుగుతుంది. 41వ శానిటరీ వార్డును చూచినట్లయితే శానిటరీ ఆఫీసుకు రెండు ప్రక్కల

చివరల సుమారు 2 కిలోమీటర్లు దూరం ఉండి, 4 సార్లు వారు మస్తరుకు రావడానికి రోజుకు 8 కిలోమీటర్లు నడవవలసి వస్తున్నందున, వారికి మస్తరు పూర్వపు పద్ధతిని కొనసాగించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

17/544- 14వ డివిజన్‌లో పాత ఆంజనేయ స్వామి వారి డొంక రోడ్డులో ఉన్న సుమారు 50 గృహముల వారికి 21-4-1991న ఒక్కొక్కరికి 22 చదరపు గజముల ఇంటి నివేశన స్థలం మంజూరు చేసియున్నారు. అప్పటి నుంచి సదరు స్థలములో వారు చిన్న చిన్న నివేశ గృహములు నిర్మించుకొని మున్సిపల్ కార్పోరేషన్ వారికి పన్నులు చెల్లించుట జరుగుచున్నందున, వారికి రిజిస్ట్రేషన్ సౌకర్యం కలుగజేసేటట్లు స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్స్ వారికి కౌన్సిల్ ద్వారా తగు ఆదేశాలను పంపవలసినదిగా ప్రతిపాదించడమైనది.

<u>శ్రీ పి.గౌతమ్ రెడ్డి, 44వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-</u>

18/545- వృద్ధాప్య పెన్షన్‌లను బ్యాంక్‌ల ద్వారా ఇవ్వడాన్ని చర్చించి నిర్ణయించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించడమైనది.

19/546- నగరములోని 9వ డివిజన్‌లో నీటి మీటర్ల ఏర్పాటు ప్రయోగాత్మకంగా ప్రారంభించాలనే ఉద్దేశ్యముతో అధికారులుచేయు ప్రయత్నాలపై చర్చించి నిర్ణయించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

20/547- 23-1-2007న దిన పత్రికలలో "వాటర్ మీటర్ల" విషయమై షార్టు టెండర్ నోటీసు నగరపాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు గారి ద్వారా ఇవ్వడం జరిగినది. సదరు టెండరును రద్దు పర్చవలసినదిగా కోరుచూ ప్రతిపాదించడమైనది.

<u>శ్రీ దోనేపూడి కాశీనాథ్, 23వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-</u>

21/548- విజయవాడ నగరములో వాటర్ కుళాయి కనెక్షన్లకు నీటి మీటర్లు ఏర్పాటు చేసి పన్ను విధించాలని నగరపాలక సంస్థ ఉత్తర్వులు ఆర్.సి.సిసి-23/2007, తేది.16-01-2007ను వెంటనే రద్దుపర్చాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

<u>శ్రీ అబ్దుల్ ఖాదర్, 27వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-</u>

22/549- స్థానిక భవానీపురంలో అనేక సంవత్సరాలుగా "లారీ స్టాండ్" నడపబడుచున్నది. సదరు "లారీ స్టాండ్" గత కొద్ది నెలలుగా లారీలు ప్రవేశించకుండా గడ్డర్లు వేయడం జరిగినది. లారీ యజమానులు తమ లారీలను పార్కు చేయుటకు ఇబ్బందిపడుతూ రోడ్డు ప్రక్కన పార్కు చేయుచున్నారు. దీని వలన రోడ్డు మరియు డ్రైను పాడైపోవడం జరుగుచున్నది. అంతే కాకుండా లారీ స్టాండ్‌ను ఆపి వేయటము వలన నగరపాలక సంస్థకు లక్షలాది రూపాయలు నష్టం వాటిల్లుచున్నది. కావున సదరు "లారీ స్టాండ్"ను నగరపాలక సంస్థ ద్వారా నిర్వహించాలని ప్రతిపాదించటమైనది.

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

అందరు వార్డు మెంబర్లకు మరియు ఎక్స్-అఫిషియో మెంబర్లకు.
నకలు:-స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ మరియు మేయరు గారికి,
,, డిప్యూటీ మేయరు గారికి,
,, కో-ఆప్టెడ్ మెంబర్లకు,
,, కమీషనరు గారికి మరియు అదనపు కమీషనరు (జనరల్) గారికి,
,, ఎగ్జామినర్ గారికి మరియు అందరు అధికారులకు,
,, అందరు సూపరింటెండెంటులకు,
,, నోటీసు బోర్డునకు.

విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తింపబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్–88(జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు

...

శ్రీమతి చెన్నూరి సుభాషిణి, 36వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు

23/550- 36వ డివిజన్‌లో వివిధ ప్రాంతాలలో సైడు డ్రైయిన్లు, కొండ ప్రాంతం మెట్లు పాడైనవి. ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున ఈ క్రింది ప్రాంతం వీధి సైడు డ్రైయిన్లు, మెట్లు రిపేర్లు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

డ్రైయిన్లు:- 1. ఫ్రైజర్‌పేట కొండపై చర్చి ప్రక్క వీధి సైడు మెట్లు, డ్రైయిన్లు రిపేర్లు.
2. మస్తాన్ వీధి డ్రైయిన్లు మెట్లు రిపేరు,
3. వొట్టిజయా సందు డ్రైయిన్లు రిపేర్లు, మెట్లు రిపేర్లు.
4. అన్నపూర్ణమ్మ వీధి డ్రైయిన్లు మరియు మెట్లు రిపేర్లు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

24/551- 36వ డివిజన్ మున్సిపల్ వర్కర్స్ కాలనీ, కొండ ప్రాంతములో వివిధ రోడ్లు సైడు డ్రైయిన్లు మరియు మెట్లు రిపేర్లు చేయవలసి వున్నది. అవి పాడైపోవుట వలన స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు.

1 ఇర్సప్ప గుడి సందు సైడు డ్రైయిన్లు మరియు మెట్లు రిపేర్లు.
2 బ్రహ్మంగారి గుడి అడ్డ రోడ్డు డ్రైయిన్లు మరియు మెట్లు రిపేర్లు.
3 దుర్గ గుడి సందు డ్రైయిన్లు మరియు మెట్లు రిపేర్లు.
4 మువ్వా గోపయ్య వీధి డ్రైయిన్లు మరియు మెట్లు రిపేర్లు.
5 మందా లక్ష్మి వీధి డ్రైయిన్లు మరియు మెట్లు రిపేర్లు.
6 కమ్యూనిటీ హాలు ప్రక్క వీధి డ్రైయిన్లు మరియు మెట్లు రిపేర్లు.
7 కె.దుర్గమ్మ వీధి డ్రైయిన్లు మరియు మెట్లు రిపేర్లు.

పైన తెల్పిన వీధులలో మెట్లు మరియు సైడు డ్రైయిన్లు రిపేర్లు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

25/552- 36వ డివిజన్‌లో ఉన్న కమ్యూనిటీ హాలు పాడై వర్షం నీరు కురుస్తున్నది. 36వ డివిజన్ ఎక్కువ భాగం స్లమ్ ఏరియా ఉండి ఎక్కువగా ఎస్.సి., ఎస్.టి., మరియు బి.సి., తరగతులకు చెందిన నిరుపేద ప్రజానీకం నివశిస్తూ కమ్యూనిటీ హాలు వివిధ ప్రజోపయోగ అవసరాలకు వినియోగిస్తున్నారు. ప్రస్తుతం అది రిపేర్లకి రావడం వలన అనేక ఇబ్బంధులు ఎదుర్కొనుచున్నారు. కావున వెంటనే కమ్యూనిటీ హాలు రిపేర్లు చేసి కొండ ప్రాంతం వర్షం నీరు కమ్యూనిటీ హాలు ఉన్న స్థలములోనికి ప్రవేశించకుండా రిటైనింగ్ వాలు నిర్మాణం చేసి స్థలం ఫ్లోరింగ్ కూడా చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ బోయి సత్యబాబు, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు

26/553- గొల్లపాలెం గట్టు, క్వారిపై కొండ ప్రాంతములో వున్న ఖాళీ స్థలములో అపరిశుభ్రముగా వుంటున్నది. అందు వలన ఆ ప్రాంతము నందు పచ్చదనం పరిశుభ్రత కొరకు గ్రీనరీ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

27/554- నగరములో వున్న 16 కొండ ప్రాంతాల డివిజన్‌లకు రిటైనింగ్ వాల్స్ నిర్మాణం కొరకు జవహర్‌లాల్ నెహ్రూ అర్బన్ రెన్యూవల్ మిషన్ పథకం ద్వారా ప్రత్యేకముగా నిధులు కేటాయించి రిటైనింగ్ వాల్స్ నిర్మాణం చేపట్టవలసినదిగా ప్రతిపాదించటమైనది.

28/555- మహంతీపురంలో ఉన్న నగరపాలక సంస్థ,దాసాంజనేయ స్వామి గుడి ఆవరణలో వున్న రేకుల షెడ్ నందు ఉచిత మహిళా కుట్టు శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయుటకు వెంటనే చర్యలు చేపట్టాలని ప్రతిపాదించటమైనది.

శ్రీ పత్తి నాగేశ్వర రావు, 28వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

29/556- 28వ డివిజన్ యందు క్రాంబే రోడ్డు నుండి ఆర్.టి.సి. వర్క్ షాపు రోడ్డుకు, మధ్యలో, 7 కాలనీలు వున్నవి. టెలీఫోను కాలనీ, రామమోహన ఎన్‌క్లేవ్, పోలీస్ కాలనీ, మిల్క్ కాలనీ, మసీదు రోడ్డు, నేతాజీ రోడ్ల క్రాస్ రోడ్డులకు రహదారి నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణకు, చట్ట ప్రకారం సేకరించుటకు తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి పెన్మెత్స దుర్గాభవాని, 53వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

30/557- 53వ డివిజన్ పరిధిలోని సింగ్ నగర్ 28వ బ్లాకు ప్రక్కన గల రిజర్వు బ్లాకు నందు గత 30 సం.ములకు పైగా నివాసముంటున్న నివాసితులకు పట్టాలు ఇవ్వడంతోపాటు, రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

31/558 – నగరములో దోమల నివారణకు సత్వర చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి చెన్నూరి సుభాషిణి, 36వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన

32/559 – విజయవాడ నగరములో పేద, మద్య తరగతి ప్రజలు ప్రభుత్వము పెంచిన విపరీత పాల ధరలు వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున వెంటనే పెంచిన పాల ధరలను తగ్గించే విధంగా ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

33/560- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో సాంస్కృతిక, రాజకీయ, ప్రజా సంఘాల కార్యక్రమాలకు వినియోగించుకొనుటకు ప్రస్తుతం ఉన్న అద్దె రోజు ఒక్కింటికి కల్చరల్ కార్యక్రమాలకు రూ.2,025/-లు, మరియు ఇతరములకు రూ.2,525/-లు కొనసాగిస్తూ, కేవలం వ్యాపారపరంగా నిర్వహించు కార్యక్రమాలకు మాత్రమే రోజుకు రూ.10,000/-లు అద్దె వసూలు చేయవలసినదిగా స్థాయీ సంఘము చేసిన తీర్మానాన్ని (తీర్మానము నెం.271, తేది: 19-12-2006) ఖచ్చితంగా అమలు జరపవలసినదిగా ప్రతిపాదించడమైనది.

34/561- నగరములో ఇళ్ళకు నీటి మీటర్లు బిగించరాదని కౌన్సిల్‌లో తీర్మానము నెం.602, తేది: 29-12-2005 ప్రకారము తీర్మానించినా, కొన్ని ప్రాంతాలలో ప్రయోగాత్మకంగా నీటి మీటర్లు ఏర్పాటు చేయాలనేటటువంటి చర్యలను పూర్తిగా నిలుపుదల చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించటమైనది.

35/562- నీటి మీటర్లు కొనుగోలు చేయడానికి యిచ్చిన షార్టు టెండరు (ఆర్.సి.నెం.ఇ.ఇ.-3/12854/2007, తేది: 22-01-2007) నోటీసును రద్దు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

36/563 – నగరపాలక సంస్థ వార్డు కమిటీ సమావేశ తీర్మానాలను అమలు జరుపుటకు ఖచ్చితమైన చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ కాశీనాథ్ దోనేపూడి, 23వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

37/564 - నగరపాలక సంస్థ పరిధిలోని వివిధ వర్గాల పౌరులపై అధికార యంత్రాంగం చట్ట విరుద్ధంగా విధిస్తున్న ఫైన్‌లను నిలుపుదల చేయాల్సిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

38/565 - విజయవాడ నగరపాలక సంస్థ హెల్త్ విభాగం మరియు వివిధ విభాగాలలో పనిచేస్తున్న డ్వాక్రా, సి.యం.ఇ.వై., కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు నెం.524 ప్రకారం నెలకు రూ.2,220/-లకు సవరించి వేతనాలు పెంచి అమలు జరుపుటకు తగిన చర్యలు వెంటనే చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

39/566 - భారతదేశానికి వ్యవసాయరంగం తరువాత మోటారు రంగం అంటే (రవాణా రంగం) రెండవ స్థానంలో ఉంది. అలాంటి మోటారు రంగానికి కేంద్ర బిందువు విజయవాడ నగరం ఆసియాలోనే పేరున్న ఆటోనగర్‌లలో మన జవహర్ ఆటోనగర్ ఒకటి, విజయవాడ నగరంలో నుంచి ఎన్.హెచ్.5 మరియు ఎన్.హెచ్.9 రోడ్డుల ద్వారా రోజు వారి వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు జరుపుచున్నందున మరియు రవాణా రంగానికి జంక్షన్‌గా ఉన్నందున (ఎన్.హెచ్.5 - మద్రాస్ నుండి కలకత్తా) ఎన్.హెచ్.9 (మచిలీపట్నం నుండి బొంబాయి) ఇంకా ఎన్నో మహా నగరాలకు జంక్షన్ అయినందువలన ఇక్కడ ఉన్న జనాభాలో ఎక్కువ శాతం ట్రాన్స్‌పోర్టు రంగమైన రవాణా రంగాన్ని నమ్ముకొని జీవనం సాగిస్తున్నారు. వారి జీవన వ్యాపార ఫలితంగానే విజయవాడ నగరం మహా నగరంగా తయారైంది అని అనడానికి అతిశయోక్తి కాదు. అలాంటి రవాణా రంగానికి కృష్ణలంక కేంద్ర బిందువుగా ఉన్నందు వలన ఈ ప్రాంతంలో లారీ డ్రైవర్లు, క్లీనర్లు, ఓనర్లు ఎక్కువ మంది నివసించుచున్నారు. ముఖ్యంగా 14వ డివిజన్‌లో అధిక శాతం లారీ వర్కర్లు ఉన్నారు. వారు ఇంతకు ముందు లారీలను ఎన్.హెచ్.నెం.5 ఫీడర్ రోడ్డులో లారీలను నిలుపుదల చేసి డ్యూటీలు మారుట జరిగేది. ఫీడర్ రోడ్డులో గడ్డర్లు వేయుట వలన వారి లారీలను చిన్న చిన్న రోడ్ల గుండా ఇరుకు సందులలో నిలుపుదల చేయడం వలన సైడ్ డ్రైయిన్లు, రోడ్లు పాడై పోవడం జరుగుచున్నది. ఆ ప్రాంతంలో నివసించుచున్న లారీ డ్రైవర్లు, క్లీనర్లు డ్యూటీలు మారే నిమిత్తం కొంత సమయం లారీలను నిలుపుదల చేసేటట్లుగా రామలింగేశ్వర నగర్‌లోని పాత డంపింగ్ యార్డులో అవకాశం కల్పించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

## ది.05-02-2007 సోమవారం ఉదయం గం.10.30 ని.లకు జరుగు సాధారణ సర్వ సభ్య సమావేశములో కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు

40/567- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో వివిధ వ్యాపార మరియు ఇతర కార్యకలాపాల నిర్వహణకై సెక్షన్లు 516, 521, 539 మరియు 623 ప్రకారము లైసెన్సు పొందవలసియున్నది. సదరు లైసెన్సుల మంజూరుకై సెక్షన్ 622 (2) ప్రకారము లైసెన్సు ఫీజులను కమీషనరు గారిచే నిర్ణయించబడి కౌన్సిలు వారి అనుమతి పొందవలసియున్నది. ప్రస్తుతము అమలులోవున్న డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ ఫీజులను ది.1-04-2004 నుండి అమలగునట్లుగా తీర్మానము నెం.384, ది.24-02-2004 ద్వారా ఆమోదము పొందియున్నది. సదరు రేట్లను నిర్ణయించి మూడు సంవత్సరముల కాలము అయినందున వాటిని మరలా రివైజ్‌చేయవలసిన ఆవశ్యకత ఉన్నది. అందువలన ది.1-04-2007 నుండి మూడు సంవత్సరములపాటు అమలులో ఉండునట్లుగా అనగా ది.31-03-2010 వరకు ఇందుతో జతపరచిన రేట్ల ప్రకారము 50 శాతము పెంపుదల సూచిస్తూ కొన్ని (30) ట్రేడ్‌ల వృత్తులపై ఏ విధమైన పెంపుదల లేకుండా ప్రతిపాదించుచూ ఆమోదము కొరకై ఉంచబడిన ఆఫీసు వారి సూచన చదవడమైనది. (Rc.F3-57351/2005)

**41/568** – గవర్నమెంట్ వారి మెమో నెం.**21478/కె2/2006-2,** ది.**12-1-07** నందు సూచించినట్లు డెత్ రిలీఫ్, విజయవాడ నగరపాలక సంస్థలోని ఉపాధ్యాయ సర్వీసు పెన్షనర్లకు నగరపాలక సంస్థ నిధుల నుండి చెల్లించవలసినదిగా సూచించడమైనది.

కావున గవర్నమెంటు వారి మెమో నెం.**21478/కె2/2006-2,** ది.**12-1-07** నందు సూచించినట్లు డెత్ రిలీఫ్ విజయవాడ నగరపాలక సంస్థలోని సర్వీసు పింఛన్‌దార్లకు (ఉపాధ్యాయులు) వర్తింప చేయుటకుగాను అనుమతి కొరకు మరియు రికార్డు నిమిత్తము కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది. (ఆర్.సి.సి**11-16603/2006**).

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

దీ.05-02-2007 సోమవారము ఉదయము గం.10.30ని॥లకు జరిగిన
విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు ప్రొసీడింగ్స్

సభకు మేయరు శ్రీమతి మల్లిక బేగం గారు అధ్యక్షత వహించిరి.

* * *

**1/528** – ధృవపర్చడమైనది

**2/529** – ప్రశ్నలు – సమాధానములు
ఈ అంశమును అందరు సభ్యుల ఆమోదముతో రద్దుపర్చడమైనది.

ఈ క్రింది అంశములను సభ్యుల ఆమోదముతో మొదటి అంశముగా చర్చించటమైనది:

**19/546, 20/547, 21/548, 34/561, 35/562** – ఈ అంశమునకు సంబంధించి గతములో చేసిన కౌన్సిల్ తీర్మానములను అమలు చేయవలసినదిగాను, నగరములో నీటి మీటర్లు ఏర్పాటు విషయమై ప్రజాభిప్రాయాన్ని తెలియజేసి తగు నిర్ణయము తీసుకొనుటకు గౌరవనీయులైన మేయరు గారి అధ్యక్షతన డిప్యూటీ మేయరు మరియు అన్ని పక్షాల సభా నాయకులు మరియు స్థానిక పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులతో కలసి అఖిలపక్షముగా గౌరవ ముఖ్యమంత్రి వర్యులను, మున్సిపల్ శాఖామాత్యులను మరియు ప్రభుత్వ ఉన్నతాధికారులను కలుసుకొనుటకు నిర్ణయిస్తూ అందుకు సంబంధించిన తేదీని సమయమును సంప్రదించి నిర్ణయించుటకు మేయరు గారికి అధికారమిస్తూ అప్పటి వరకు నగరములో నీటి మీటర్ల ఏర్పాటుకు ఏ విధమైన చర్యలు చేపట్టరాదని నిర్ణయిస్తూ తీర్మానించడమైనది.

సదరు పై అంశములు సంపూర్తి కాకుండ గనే సభను మెజారిటీ సభ్యుల ఆమోదముతో
దీ.8-02-2007ఉదయము గం.10.30ని॥లకు వాయిదా వేసినట్లు ప్రకటించినారు.

దీ.8-02-2007న ఉదయము గం.10.30ని॥లకు వాయిదా వేయబడిన
సర్వ సభ్య సమావేశమునకు ఈ క్రింది సభ్యులు మినహా మిగిలిన సభ్యులందరూ హాజరైనారు.
శ్రీ వెంకట సత్యన్నారాయణ, శ్రీమతి కోళ్ళ సుధారాణి, శ్రీమతి వీరమాచినేని లలిత,
శ్రీ శిష్ట్లా రామలింగమూర్తి.

ఎక్స్-అఫిషియో సభ్యులు: శ్రీ లగడపాటి రాజగోపాల్, పార్లమెంట్ సభ్యులు,
శ్రీ షేక్ నాసర్ వలి, శాసన సభ్యులు, శ్రీ వంగవీటి రాధాకృష్ణ, శాసన సభ్యులు గారులు సభకు హాజరైనారు.

కో-ఆప్టెడ్ సభ్యులు: శ్రీ కోరాడ విజయకుమార్, శ్రీమతి చలపాటి లలితాదేవి గార్లు మినహా మిగిలిన
సభ్యులు హాజరైనారు.

సభ ప్రారంభమైన వెంటనే మరలా నెం.19/546, 20/547,21/548, 34/561,
35/562 లు గల అంశములను చర్చించి పై తీర్మానమును ఖరారు చేసినారు.

**3/530** – ఈ అంశము నందు అన్సారీ పార్కు, వి.హెచ్.ఆర్. కాంప్లెక్స్‌లను తొలగించుచూ మిగిలిన మార్కెట్లయందు ప్రస్తుతమున్న లీజుదారులకు ఏ విధమైన అదనపు గుడ్‌విల్ లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయవలసినదిగా కోరుతూ ఆఫీసు వారి సూచన ఆమోదించుచూ తీర్మానము ప్రవేశపెట్టగా,

పై ప్రతిపాదిత తీర్మానముపై శ్రీ సిహెచ్.బాబూరావు, 55వ డివిజన్; శ్రీ పి.గౌతమ్ రెడ్డి, 44వ డివిజన్; శ్రీ ఎరుబోతు రమణారావు, 52వ డివిజన్ మెంబరు గార్లు ఈ క్రింది సవరణ తీర్మానమును ప్రవేశపెట్టగా, శ్రీ డి.వి.రమణ బాబు, 31వ డివిజన్; శ్రీ డి.కాశీనాథ్, 23వ డివిజన్ మరియు శ్రీమతి కె.విమలకుమారి, 13వ డివిజన్ మెంబరు గార్లు బలపర్చినారు.

సవరణ తీర్మానము : ''ఈ అంశముపై పిలిచిన ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇన్‌ట్రెస్ట్ (పి.పి.పి)ను రద్దుపర్చుచూ గోవిందరాజుల మార్కెట్టు, మహంతీ మార్కెట్లు నగరపాలక సంస్థ ద్వారానే నిర్మాణము చేయాలని ప్రస్తుత లీజుదారులకు ఎటువంటి గుడ్‌విల్ లేకుండా తిరిగి వారికి వ్యాపారానికి అవకాశం కల్పించాలని తీర్మానించడమైనది.''

పై సవరణ తీర్మానముపై వాయిస్ ఓటింగ్ పెట్టగా, **54** మంది సభ్యులకుగాను సవరణకు అనుకూలముగా **26** మంది సభ్యులు, వ్యతిరేకముగా **28** మంది సభ్యులు ఓటు చేసినారు.

కావున, పై సవరణ తీర్మానము వీగిపోయినదని ప్రతిపాదిత తీర్మానము ఆమోదించబడినదనియూ సభాధ్యక్షుల వారు ప్రకటించినారు.



**4/531** – ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

**5/532** – ప్రభుత్వ రిజిస్ట్రేషన్ విలువ ప్రకారం **100** గజముల స్థలముల లోపు నివసించుచున్న వారికి **10%** చొప్పున మరియు **200** గజముల స్థలముల లోపు నివసించుచున్న వారికి **20%** చొప్పున చెల్లించిన వారికి పట్టాలు రిజిస్ట్రేషన్ చేయవలసినదిగా తీర్మానించడమైనది.

**6/533** – ప్రభుత్వ రిజిస్ట్రేషన్ విలువ ప్రకారము **100** గజముల స్థలములో నివసించుచున్న ఎలాటీస్‌కు **3%** చొప్పున, నాన్-ఎలాటీస్‌కు **8%** చొప్పున మరియు **200** గజముల స్థలములో నివసించుచున్న ఎలాటీస్‌కు **10%** చొప్పున, నాన్-ఎలాటీస్‌కు **20%** చొప్పున చెల్లించినచో రెగ్యులరైజ్‌చేసి పట్టాలు, రిజిస్ట్రేషన్ చేయవలసినదిగా తీర్మానించడమైనది.

**7/534** – ఆఫీసు సూచనను తిరస్కరించడమైనది.

**8/535** – రిజిస్ట్రేషన్ వున్నటువంటి లేదా పట్టాలు వున్నటువంటి వాటికి ప్లానులు మంజూరు చేయవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

**9/536** – ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

**10/537**– ప్రతిపాదన ఆమోదించుచూ కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

**11/538**– ప్రతిపాదన ఆమోదించడమైనది.

**12/539**– ప్రతిపాదన ఆమోదించడమైనది.

**13/540**– ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**14/541** – సదరు అంశమును రెండవ వార్డు కమిటీకి రిఫర్ చేయడమైనది.

**15/542** – కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము ఓ.ఎ.పి.పెన్షన్‌దారులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా కమీషనర్ గార్ని తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది.

**16/543** – సిబ్బంది ఇబ్బంది పడకుండా పాత విధానాన్నే కొనసాగిస్తూ శానిటేషన్ విధానము మెరుగుపర్చే విధంగా తగు చర్యలు తీసుకొనవలసినదిగా కమీషనర్ గార్ని కోరుతూ తీర్మానించడమైనది.

17/544 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

18/545 – కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము ఓ.ఎ.పి. పెన్షన్‌దారులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా కమీషనర్ గార్ని తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది.

22/549 – ప్రతిపాదన ఆమోదించడమైనది.
23/550– ప్రతిపాదన ఆమోదించడమైనది.



24/551 – ప్రతిపాదన ఆమోదించడమైనది.
25/552 – ప్రతిపాదన ఆమోదించడమైనది.
26/553 – ప్రతిపాదన ఆమోదించడమైనది.
27/554 – ప్రతిపాదన ఆమోదించడమైనది.
28/555 – ప్రతిపాదన ఆమోదించడమైనది.

29/556 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.
30/557 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

31/558 – ప్రతిపాదన ఆమోదించడమైనది.
32/559 – ప్రతిపాదన ఆమోదించడమైనది.

33/560 – స్థాయీ సంఘ తీర్మానము నెం.271, తేది: 19-12-2006ను అమలుపర్చవలసినదిగా తీర్మానించడమైనది.

36/563 – ప్రతిపాదన ఆమోదించడమైనది.
37/564 – ప్రతిపాదన ఆమోదించడమైనది.

38/565 – ప్రభుత్వ ఉత్తర్వులు అమలుపర్చుటకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది.

39/566 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

40/567 – వాయిదా వేయడమైనది.

41/568 – ఆఫీసు సూచన ఆమోదిస్తూ రికార్డు చేయడమైనది.

సభాధ్యక్షుల వారు సాయంత్రం గం.5.30ని॥లకు సభ ముగిసినట్లు ప్రకటించినారు.

(సం.) ఇ.అశోక్ మౌర్య,
సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

(సం.) మల్లిక బేగం,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.